ఈనాడు
epaper.eenadu.net

# కేంద్ర పథకాలపై ప్రచారం

**పాడేరు, న్యూస్‌టుడే:** కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఆర్థిక చేరిక కేంద్రీకృతంపై జులై ఒకటి నుంచి సెప్టెంబర్ 30 వరకు ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు లీడ్ బ్యాంకు మేనేజర్ మాతునాయుడు తెలిపారు. దీనిలో భాగంగా జిల్లాలోని 430 గ్రామ పంచాయతీలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి అందరికీ బ్యాంకు ఖాతాలు తెరుస్తామన్నారు. ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజనపై వివరిస్తూ ప్రజలంతా వినియోగించుకోవాలని సూచిస్తామని కలెక్టర్ దినేష్‌కుమార్ అన్నారు. అనంతరం ప్రచార గోడ పత్రులు ఆవిష్కరించారు. సహాయ కలెక్టర్ చిరంజీవి నాగ వెంకట్ సహిత్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్ నంద్ పాల్గొన్నారు.

Date : 02/07/2025 EditionName : ANDHRA PRADESH ( ALLURI SEETARAMARAJU ) PageNo : 03